## క్లుప్తంగా

### గాయకుడికి అవార్డు



అవార్డు అందుకుంటున్న వెంకట్

కొణిజర్ల: మండలంలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన జానపద గాయకుడు కళాకారుడు నకిరికంటి వెంకట్‌కు జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే భారత్ విభూషణ్ అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వీఆర్.శ్రీనివాసరాజు జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి సుధాకర్‌రావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాచే కృష్ణవేణి, సినీ నటుడు దైవజ్ఞ శర్మల చేతుల మీదుగా వెంకట్ అవార్డు అందుకున్నాడు. సామాజిక సేవా కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలలో విద్య, వైద్యంపై ప్రచార కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నందుకు వెంకట్‌కు అవార్డు అందజేసినట్లు తెలిపారు.

### పరామర్శ..



పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చింతకాని: మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న–తుపాకుల అగ్గిరాములు కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, మంకెన రమేష్, గురిజాల హనుమంతురావు, పర్సగాని ఏడుకొండలు, మరీదు లక్ష్మీనారాయణ, కందిమళ్ల శ్రీను, సోంపోగు ఏసోబు, దారెల్లి నాగరాజు, కాశిమాల ఫ్రాన్సిస్, పర్సగాని బస్వయ్య, బండి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎంపీటీసీకి..**

తల్లాడ: మండలంలోని బిల్లుపాడు మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మంను బీజేపీ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న బ్రహ్మంను బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు రాయల రమేష్, సంగీతం సాయిచంద్, పులి వెంకటేశ్వర్లు, ఉద్దగిరి రామారావు, చౌడా నాగేశ్వరరావు, బెల్లంకొండ రవితేజ ఉన్నారు.

### సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న నాయకులు

చింతకాని: మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీసీ రోడ్డుకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి, నాయకులు కూరపాటి కిషోర్, సట్టు వెంకటేశ్వర్లు, జమ్ముల కృష్ణారెడ్డి, ఏపూరి సత్యం, జమ్ముల అశోక్‌రెడ్డి, పంది మురళీకృష్ణ, పగడాల రాధాకృష్ణ, షేక్ ఫకీర్ సాహెబ్, మద్దిని లక్ష్మయ్య, పంది వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, చాట్ల రాజశేఖర్, జమ్ముల జితేందర్‌రెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, చాట్ల బాబు, పదిమెల వెంకటనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

### దుస్తుల వితరణ



కొండయ్యకు దుస్తులు అందజేస్తున్న నాగేశ్వరరావు

మధిర: మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్డులో మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు నిర్వహిస్తున్న సమాజ సేవకులు, హెల్త్ సూపర్‌వైజర్ లంకా కొండయ్యకు ఆదివారం విశ్రాంత ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరరావు దుస్తులు వితరణ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ... మానవసేవే మాధవసేవ అని, ఇళ్లలో అదనంగా ఉన్న పాత దుస్తులు సేకరించి ప్రమాద బాధితులకు, నిరుపేదలకు, వలస కూలీలకు అందజేస్తున్న కొండయ్య సేవలు అభినందనీయమన్నారు. దుస్తులు అందజేసిన వారిలో భాస్కరరావు, మిర్యాల రమణ గుప్తా, కోనా ధనికుమార్, కొల్లా రాజా తదితరులు ఉన్నారు.

# దుమ్ము లేస్తోంది.. బాబోయ్

- చుక్కలు చూపిస్తున్న రోడ్లు
- పదుల సంఖ్యలో టిప్పర్ల రవాణా
- వాహనదారులు, వ్యాపారుల ఇబ్బందులు
- రోడ్డుపై అరకొరగా నీళ్లు చల్లుతున్న కాంట్రాక్టర్



నిరంతరాయంగా తిరుగుతున్న లారీలు

మధిర: రైల్వేశాఖ నూతనంగా నిర్మిస్తున్న మూడో లైన్ రైల్వే ట్రాక్‌కు నిరంతరాయంగా మట్టిని టిప్పర్లు, లారీలతో రవాణా చేస్తుండటంతో దుమ్ము రేగుతోంది. అయితే లారీలు తిరిగే సమయంలో దుమ్ము లేవకుండా వాటర్ ట్యాంకర్‌తో నీళ్లు చల్లాల్సి ఉండగా.. కాంట్రాక్టర్ అరకొరగా నీళ్లు చల్లి చేతులు దులుపుకుంటున్నాడు. దీంతో రొడ్లపైన ఉన్న దుమ్మంతా లేచి పక్కన ఉన్న షాపుల్లో ఉన్న వస్తువులపై పడుతుంది. దీంతో ఆ వస్తువులను కొనేందుకు ప్రజలు సముఖత చూపించడం లేదని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బోణీ కూడా కావడం లేదు..**

అసలే బేరాలు లేక ఇబ్బంది పడుతుంటే.. ఇక లారీలు నిత్యం మట్టినేసుకుని తిరగడంతో దుమ్మంతా లేచి షాపుల్లోని వస్తువులపై పడడంతో మట్టి కొట్టుకుపోతున్నాయి. దీంతో బోనీకూడా కావడం లేదని వ్యాపారస్తులు వాపోతున్నారు. అంతేకాకుండా ఈ దుమ్ము లేవడంతో దుకాణాల్లో ఉంటున్న వ్యాపారులు, రోడ్డుపై నడుస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. ఈ రోడ్డు పక్కనే సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కూడా ఉండటంతో కోర్టుకు వచ్చే వారు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..**

నిత్యం టిప్పర్లు, లారీలు అధిక లోడుతో రోడ్డుపై తిరగడంతో రోడ్లపై గుంతలు పడి అధ్వానంగా తయారయ్యింది. కనీసం ఇకనైనా సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం రోడ్లపై నిల్లు చల్లించడంతో పాటు గుంతలు పడిన చోట మరమ్మతులు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా రైల్వేట్రాక్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత వ్యాపారులకు, ప్రజలకు సమస్య లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



లోడుతో వెళ్తున్న లారీలు



నీళ్లు చల్లకపోవడంతో దుమ్ముగా కనిపిస్తున్న మధిర మెయిన్ రోడ్డు

**ఇబ్బందిగా ఉంది..**



దుకాణం ముందు నుంచి రోజు పదుల సంఖ్యలో మట్టి లారీలు తిరుగుతున్నాయి. నిరంతరం దుమ్ము లేవడం వల్ల దుకాణంలో కూర్చోలేని పరిస్థితి. ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. వ్యాపారం తగ్గిపోయింది. నిత్యం వందలాదిమంది ప్రజలు తిరిగే ప్రధాన రహదారిపై తరచూ నీళ్లు చల్లడం లేదు.

– తూములూరి రాజా, పెయింట్స్ వ్యాపారి

**బేరాలు తగ్గాయి..**



గత పది సంవత్సరాలుగా తోపుడు బండిపై పండ్లు పెట్టుకొని అమ్ముకుంటున్న. మామూలుగానే అన్ని వ్యాపారాలు కుంటుపడ్డాయి. దీనికితోడు రైల్వే ట్రాక్ పనుల కోసం ఉదయం నుంచి రాత్రి వరకు మట్టి లారీలు తిరుగుతున్నాయి. దుమ్ము లేచి పండ్లకు అంటుకొని పాడైపోతున్నాయి.

– చిలివేరు కిరణ్, పండ్ల వ్యాపారి

## నిరుపయోగంగా 'పైకా' భవనం



శిథిలావస్థలో ఉన్న పైకా భవనం

కొణిజర్ల: మండల కేంద్రంలో క్రీడా అవసరాల కోసం నిర్మించిన మండల పైకా భవనాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. సుమారు 13 ఏళ్ల క్రితం మండలాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పైకా భవనాలను నిర్మించి క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించింది. అయితే అటు తర్వాత వాటిని పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. ఎంఈఓ కార్యాలయం పక్కనే ఉన్నా దానిని పట్టించుకోకపోవడంతో చెదలు పట్టి, గోడలు శిథిలావస్థకు చేరుకున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలను పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు పట్టించుకుని భవనాన్ని తిరిగి పునరుద్ధరించి క్రీడా వస్తువులు, చిన్నపాటి జిమ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే వర్ధమాన క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని క్రీడాభిమానులు కోరుతున్నారు. మండల అధికారులు పట్టించుకుని భవనాన్ని కాపాడాలని స్థానికులు, క్రీడాకారులు కోరుతున్నారు.

### కల్యాణానికి ముస్తాబవుతున్న ఆలయం



శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం



కొలువుదీరిన స్వామివారు

కారేపల్లి: కారేపల్లిలోని సుప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వరస్వామి (సంతగుడి) దేవాలయం కల్యాణ మహోత్సవానికి ముస్తాబవుతోంది. ఈ నెల 13న సంతగుడిలో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి నల్లమోతు శేషయ్య ఆదివారం తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే కల్యాణ మహోత్సవంలో భాగంగా ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధన పూజ, ద్వార తోరణ పూజ, ఆరగింపు సేవ అనంతరం తీర్థ ప్రసాద స్వీకరణ, సాయంత్రం స్వామి వార్ల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధికి కృషి



ప్రతిపాదిత స్థలం వద్ద నాయకులు

మధిర: మధిర నియోజకవర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్న మల్లు భట్టి విక్రమార్కను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకోవచ్చని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు అన్నారు. మండలంలోని ఆత్కూరు సమీపంలోని పిల్లి గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రహదారికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3.30 కోట్ల నిధులను మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ శిలాఫలకం నిర్మాణానికి ఆదివారం నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఆత్కూరు గ్రామం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎంతోకాలంగా ఈ రోడ్డు నిర్మాణానికి ఎన్నో విధాలుగా ప్రయత్నించినప్పటికీ, ఎవరూ నిధులు మంజూరు చేయలేకపోయారన్నారు. ప్రజల కోరికను భట్టి విక్రమార్క నెరవేర్చారని ప్రజలు ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బొల్లెపోగు సత్యానందం, ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంపా వెంకటేశ్వరరెడ్డి, భైరవబొట్ల వెంకట రామనరసయ్య, బిక్కి శ్రీను, వెంకటయ్య, కంభంపాటి ఏసుపాదం పాల్గొన్నారు.

### క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

చింతకాని: మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య ఆదివారం ఆవిష్కరించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట్రామయ్య, నాయకులు గురిజాల హనుమంతరావు, గడ్డం శ్రీను, వేముల నర్సయ్య, షేక్ మదార్ సాహెబ్, కాలంగి చలమయ్య, తదితరులు పాల్గొన్నారు


### మహిళ అదృశ్యంపై కేసు నమోదు

కల్లూరు: మహిళ అదృశ్యంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలో మహిళ శనివారం సాయంత్రం కల్లూరు సెంటర్‌కు వచ్చి కన్పించకుండా పోయింది. ఈ మేరకు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### పేకాటరాయుళ్లపై..

మధిర: పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. వైరా నది ఒడ్డున, మధిరలో పేకాడుతున్నట్టు సమాచారం రాగా ఎస్సై చంద్రశేఖర్‌రావు, ట్రైయినీ ఎస్సై రోహిత్, సిబ్బంది దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు పట్టుబడగా, వారి వద్ద నుంచి ఐదు ఫోన్లు, రూ.2,700 స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

## మసీదుల్లో సందడి





సత్తుపల్లిటౌన్: పవిత్ర రంజాన్ మాసం ఈ నెల 2న ప్రారంభంకావటంతో సందడి నెలకొంది. రోజా(ఉపవాస) దీక్షలు చేపట్టిన వారు సత్తుపల్లిలోని మసీదుల్లో దువాలో పాల్గొంటున్నారు. రోజా విరమణ అనంతరం ఇఫ్తార్‌లో ఖర్జూరాలు, పండ్లు, గంజి, ప్రత్యేక వంటకాలు పంపిణీ చేస్తున్నారు. అయితే పండ్లు, బూందీ, ఖర్జూరాలు కొనుగోలుతో మార్కెట్ సందడిగా ఉంటోంది. ఈ మేరకు జామె మసీదుల్లో రోజా విరమణ అనంతరం ఇఫ్తార్‌విందులు నిర్వహిస్తున్నారు.

## భూములు ఎండిపోతున్నా నీళ్లివ్వరా..?



తూము వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

కొణిజర్ల: భూములకు నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నా అధికారులు ఏమీ పట్టించుకోకుండా బీబీసీ చివరి ఆయకట్టు మండలాలకు నీరు తరలిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయా గ్రామాల రైతులు బీబీసీ నుంచి వైరా మేజర్ కు నీరు విడుదల చేసే తూము వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ఎస్‌పీ బోనకల్ బ్రాంచి కాల్వ పరిధిలోని వైరా మేజర్ కాల్వ ఆయకట్టు కింద పల్లిపాడు, దిద్దుపూడి, గోపవరం, చిన్నమునగాల గ్రామాల్లో పంటలు సాగు చేశామని, వారబంధీ విధానంతో గోపవరం, చిన్నమునగాల భూములకు నీరందే పరిస్థితి లేకుండా పోయిందన్నార. అధికారులు తమ కాల్వకు తక్షణమే నీరు విడుదల చేయాలన్నారు. ఈ మేరకు ఎన్ఎస్‌పీ ఏఈ నాగేంద్రబాబు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకే నీరు తరలిస్తున్నామని, వైరా మేజర్ పరిధిలోని పంటల గురించి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. సోమవారం నీళ్లు ఇవ్వకపోతే తిరిగి ఆందోళన చేపడతామని రైతులు తెలిపారు.

## ఏపీఎంపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న నాయకులు

కల్లూరు: తమతో అసభ్యంగా ప్రవర్తించి, అవమాన పరుస్తున్న ఏపీఎంపై చర్యలు తీసుకోవాలని, ఆర్‌డీఓకు చేసిన ఫిర్యాదుపై విచారణను తప్పించుకునేందుకు ఏపీఎం బీరావల్లి రాంబాబు బకాయిలను అవినీతిగా చూపుతున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణలు ఆరోపించారు. కల్లూరులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఏపీఎం రాంబాబు చెప్పినట్లు స్త్రీనిధి నిధులు గోల్‌మాల్ కాలేదని, అవి కేవలం రికవరీ చేయాల్సిన నిధులు మాత్రమేనన్నారు. ఈ సమావేశంలో సీపీఐ కల్లూరు మండల కార్యదర్శి దామాల దయాకర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి షేక్ రంజాన్‌బి, తెలంగాణ రాష్ట్ర వీఓల సంఘం (ఏఐటీయూసీ) జిల్లా కన్వీనర్ నాగమణి, జొన్నలగడ్డ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అంకమ్మ తల్లి తిరునాళ్లు



విద్యుద్దీపాల వెలుగుల్లో శ్రీ అంకమ్మ తల్లి ఆలయం

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలోని శ్రీ అంకమ్మ, అక్కమ్మ పేరంటాల శ్రీ రామలింగయ్య స్వామి తిరునాళ్ల వేడుకలు సోమవారం నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వేమిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పూటీ పందేలు, గొర్రె పొట్టేలు పందేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## స్థానిక సంస్థల్లో ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వాలి



మాట్లాడుతున్న మహబూబ్‌పాషా

బోనకల్: ముస్లిం జనసంఖ్య ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లింలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముస్లిం ఐక్య సంఘ మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్‌పాషా డిమాండ్ చేశారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో మసీద్‌లో ఆదావారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ కులగణన ఆధారంగా ముస్లింల జనసంఖ్య అనేక ప్రాంతాల్లో చాలా ప్రాదాన్యంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్లు కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. ప్రతీ పార్టీ ఇప్పటివరకు కేవలం ఓటు బ్యాంక్‌గా పరిగణించిందని ప్రస్తుతం ఆ స్థితి మారాలని డిమాండ్ చేశారు. ఐక్యసంఘం కమిటీ సభ్యులు షేక్ మౌలానా, హుస్సేన్, చాంద్‌సాహెబ్, జానీమియా, షాజహాన్, రఫీ, డాక్టర్ హసన్, షరీఫ్ ఉన్నారు.

### సోలార్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

బోనకల్: మండలంలోని అన్ని గ్రామాల్లో గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులందరూ సోలార్ విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యుత్‌శాఖ ఏఈ మనోహర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ గ్రామంలో లబ్ధిదారుల ఎంపికపై సర్వే నిర్వహిస్తున్నందున సిబ్బందికి సహకరించి సర్వీసును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

## వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవం

**మార్మోగిన హరినామ స్మరణ**



సత్తుపల్లిటౌన్: వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠలో భక్తులు

సత్తుపల్లిటౌన్: గోవిందా.. గోవింద.. శ్రీ లక్ష్మీ రమణ గోవిందా.. ఏడుకొండలవాడా.. వేంకట రమణ గోవిందా అంటూ భక్తుల నామస్మరణలతో సత్తుపల్లి మార్మోగింది. పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో నిర్మించిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు ప్రతాపురం గిరిధరాచార్యులు ఆధ్వర్యాన 22 మంది రుత్వికులతో వేద మంత్రోచ్చరణలు, మేళతాళాల నడుమ ఆలయంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్, ఏసీపీ రఘులతో పాటు వేలాదిమంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సుమారు పది వేలమంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, చంద్రారెడ్డి, పద్మారావు, దురిశెట్టి శ్రీనివాస్, నాగు, కేశవరెడ్డి, నరసింహారావు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలకిస్తున్న భక్తులు

**శ్రీ కోదండరామ ఆలయంలో..**

ఎర్రుపాలెం: మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో ఆదివారం శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయంలో శ్రీ స్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ, యంత్ర, శిఖర ప్రతిష్ఠల కార్యక్రమం వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఉదయం గంటలకు 10–15 నిమిషాలకు అర్చకులు, పురోహితులు విగ్రహాలు ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి(నాభి శిల) విగ్రహాలను ప్రతిష్ఠించారు. జమలాపురం, వెంకటాపురం, గట్లగౌరారం, తదితర గ్రామాలకు చెందిన వందలాది భక్తులు విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమాలను కనులపండువగా తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.